దరఖాస్తుల ఆహ్వానం

రుద్రంగి, జూలై 3: చందుర్తి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రస్తుతం 4, 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు (2023-24 విద్యా సంవత్సరానికి గానూ) హకీంపేటలోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాధికారి శ్రీనివాసదీక్షితులు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉదయం 10గంటలకు వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులను ఎంపిక చేస్తామని, ఆసక్తి గల విద్యార్థులు పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలతో సకాలంలో హాజరై అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

బోయినపల్లి, జూలై 3: విలాసాగర్ గ్రామానికి చెందిన సుంకపాక రాజయ్య (సెస్ రిటైర్డ్ ఉద్యోగి) వారం క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ క్రమంలో సోమవారం బాధిత కుటుంబాన్ని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, బీఆర్ఎస్ మండల నాయకులు మాదాడి వేణుగోపాల్‌రావు, పోలాడి శేఖర్‌రావు, సంది సంపత్, గుడ్ల శ్రీనివాస్ కనకయ్య తదితరులు ఉన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

బోయినపల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ వేణుగోపాల్

బోయినపల్లి, జూలై 3: చిన్నారులకు మిటమిన్లు కలిగిన పోషకాహారం అందించినప్పుడే ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ స్వరేక్షణ్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంగన్‌వాడీ కార్యకర్తలందరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని కోరారు. కేంద్రాలకు వచ్చే పౌష్టికాహారాన్ని చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు అందించాలని కోరారు. ఇక్కడ ఎంపీడీవో రాజేందర్‌రెడ్డి, ఐసీడీఎస్ అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

సెస్ డైరెక్టర్‌కు సన్మానం

సెస్ డైరెక్టర్ సుధాకర్‌ను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

బోయినపల్లి, జూన్ 3: సెస్ డైరెక్టర్ కొట్టాపల్లి సుధాకర్‌ను సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటి కమిటీ సభ్యులు సన్మానించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో ఆయనను తోటి సభ్యులు సిరిగిరి రాంచందర్, ఈశ్వర్, తిరుపతినాయక్, తిరుపతినాయక్ ఆయనను సత్కరించారు. ఇక్కడ ఎస్సీ కార్పొరేషన్ అధికారులు తదితరులు ఉన్నారు.

నీట్‌లో విద్యార్థుల ప్రతిభ

రుద్రంగి, జూలై 3: మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పూర్వ విద్యార్థులు తూం సందీప్, సీహెచ్ హర్షశ్రీ నీట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సందీప్ 2,336, సీహెచ్ హర్షశ్రీ 3,567 స్టేట్‌ర్యాంక్ సాధించారు. తమ పాఠశాలలో చదివి, నీట్‌లో ఉత్తమ ఫలితం విద్యార్థులను కరస్పాంటెంట్ ఎలిగేటి నరేశ్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేశ్, ప్రిన్సిపాల్ హరినాథ్‌రాజు అభినందించారు.

వేములవాడ టౌన్: ఆలయ ప్రాంగణంలో మనోహర్‌రెడ్డి

వేములవాడ రూరల్: పూజలు చేస్తున్న చల్మెడ లక్ష్మీనర్సింహారావు

రుద్రంగి: వేడుకల్లో జడ్పీటీసీ, ఆలయ కమిటీ సభ్యులు

ఘనంగా గురుపౌర్ణమి

- ప్రత్యేక పూజలు చేసిన భక్తులు
- కిక్కిరిసిన ఆలయాలు
- అలరించిన సంగీత విభావరి

వేములవాడ టౌన్: పట్టణంలోని సాయిబాబా ఆలయంలో దర్శనం కోసం క్యూలో నిలబడ్డ భక్తులు

వేములవాడ టౌన్/వేములవాడ రూరల్, ఇల్లంతకుంట/రుద్రంగి, జూలై 3: పట్టణంలోని మార్కండేయనగర్‌లో గల షిర్డీ సాయిబాబా ఆలయంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచే భక్తులు సాయిబాబా ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పరివార దేవతలకు వైభవంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో దూలం రఘు బృందం అలపించిన భక్తిసంగీత విభావరి ఆకట్టుకున్నది. దాదాపు 10వేలకు పైగా మంది సాయిబాబాను దర్శించుకోగా, వీరికి అన్నదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, వేములవాడ డీఎస్పీ నాగేంద్రాచారి, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, పుల్కం రాజు, రామతీర్థపు రాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, కాంగ్రెస్ నాయకుడు ఆది శ్రీనివాస్, కౌన్సిలర్లు ఉన్నారు. ఇక్కడ సాయిబాబా ట్రస్ట్ నిర్వాహకులు వారాల దేవయ్య, రైకనపాట శ్రీనివాస్, కోనమ్మగారి నాగరాజు, కుమార్, ఎంబేరి నర్సయ్య, నాగుల యాదగిరి, గంప రాజేందర్, రమేశ్, వెంకటేశం, గంప గౌరీశంకర్, బండారి కుమార్, నాగుల యాదగిరి, పీచర రవీందర్‌రావు తదితరులు ఉన్నారు. అలాగే వేములవాడలోని సాయిబాబా ఆలయంలో బీఆర్ఎస్ నేత లక్ష్మీనర్సింహరావు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఇక్కడ మున్సిపల్ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ తదితరులు ఉన్నారు.

● వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్, హన్మాజీపేటలోని సాయిబాబా ఆలయాల్లో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. స్వామివారిని బీఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, ఏనుగు మనోహర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, శంకర్, సాగరం వెంకటస్వామి, కొమురయ్య, నాగుల విష్ణుప్రసాద్, శ్రీనివాస్‌గౌడ్, రాకేశ్, రాజు, పరశురాములు, స్వామి, వివేక్, మహేశ్, చిరంజీవి, రవి ఉన్నారు.

● ఇల్లంతకుంటలోని పలు పాఠశాలల్లో గురుపూర్ణిమ వేడుకలు నిర్వహించారు. మనకు విద్య నేర్పిన గురువులను పూజించుకోవాలని హెచ్ఎం మహేశ్ చంద్ర తెలిపారు. ఇక్కడ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

● రుద్రంగిలోని సాయిబాబా ఆలయంలో జడ్పీటీసీ గట్ల మీనయ్య, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారి పల్లకీ సేవకు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఇక్కడ ఆలయ కమిటీ సభ్యులు తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి, తీగల శ్యామ్‌రావు, అంగల మల్లేశం, బాసని భూమయ్య, పడాల శంకరయ్య ఉన్నారు.

ఇల్లంతకుంట: గురుపూజోత్సవంలో పాల్గొన్న టీచర్లు

బాధిత కుటుంబానికి చేయూత

బాధిత కుటుంబానికి నగదు అందిస్తున్న వైద్యులు వికాస్‌రావు, దీప

కోనరావుపేట, జూలై 3: మల్కపేట గ్రామానికి చెందిన సాదుపల్లి శ్రీనివాస్‌గౌడ్ కుటుంబాన్ని ప్రతిమ వైద్యులు చెన్నమనేని వికాస్‌రావు, దీప సోమవారం పరామర్శించి, రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. అలాగే నాగారంలో మ్యాకల నరేందర్ మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను, నిమ్మపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న సర్పంచ్ శ్రీనివాస్‌ను పరామర్శించారు. ఆయన వెంట సురేందర్‌రావు, రామచంద్రం, బాలాజీ తదితరులు ఉన్నారు. అంతకుముందు నిమ్మపల్లి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.

బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలి

కోనరావుపేట, జూలై 3: రాబోయే ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు గుండా థామస్ పేర్కొన్నారు. సోమవారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తాళ్లపల్లి రాజు, ఉపాధ్యక్షుడిగా వంతడుపుల లచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి శంకర్, కోశాధికారి పెద్దోళ్ల దేవయ్య, ప్రచార కార్యదర్శిగా దేవయ్య, సహ కార్యదర్శిగా మనోజ్, శంకర్, నరేశ్ ఎన్నికయ్యారు.

నిజామాబాద్ గ్రామంలో మాట్లాడుతున్న గుండ థామస్

గల్ఫ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాలు

వేములవాడ, జూలై 3: గల్ఫ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కరీంనగర్ జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవేందర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టామ్‌కామ్ ద్వారా సురక్షితమైన, చట్టబద్ధమైన మార్గాల ద్వారా విదేశాల్లో ఉద్యోగ నియమాకాలను రాష్ట్ర ప్రభుత్వం సులభతరం చేసిందన్నారు. దోహాఖతార్‌లోని ఆలివ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఉపాధ్యాయ ఉద్యోగాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. మదర్ టీచర్, సోషల్ స్టడీస్, ఆర్ట్, ఎకనామిక్స్, డాన్స్ టీచర్ల పోస్టులు ఖాళీ ఉన్నాయని తెలిపారు. సీబీఎస్ఈ పాఠశాలలో రెండు లేదా మూడేండ్ల అనుభవం, రెగ్యులర్ డిగ్రీతోపాటు బీఎడ్ కూడా కలిగి ఉండాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు రూ.79వేల నుంచి రూ.లక్షా 20వేల వేతనం, వసతి, రవాణా, వైద్య బీమా సౌకర్యం కల్పిస్తారని చెప్పారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మరింత సమాచారం కోసం ఈ నంబర్లలో (83286-02231, 96406-30420) సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులకు సన్మానం

విద్యార్థులను సన్మానిస్తున్న రిటైర్డ్ ఎంఈవో రామరాజు, ఉపాధ్యాయులు

బోయినపల్లి, జూలై 3: పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన నర్సింగాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలోని విద్యార్థినులను విద్య వైద్య వికాస సమితి చైర్మన్ చెన్నమాధవుని రామరాజు, హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు సన్మానించారు. దండు నందిని, బొజ్జ చందనకు మెడల్, ఇంగ్లిష్ డిక్షనరీ, మెమెంటో అందజేసి సన్మానించారు. ప్రతి విద్యార్థి పోటీతత్వంతో చదివినప్పుడు లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు. ఇక్కడ ఎస్ఎంసీ చైర్మన్ కనకయ్య తదితరులు ఉన్నారు.